చెదిరిన చీకట్లు

ఆ సాయంత్రం రామారావు చాలా హుషారుగా నడిచి వస్తున్నాడు. గుప్పుగుప్పుమని సిగరెట్టుపొగ అతని పెదవులని చీల్చుకు వస్తోంది స్టీమ్ ఎంజిన్‌లా. ఆ స్నిగ్ధమేఘాలలో ఏవో నీలాలమేడలు ప్రస్ఫుటంగా ప్రతిబింబిస్తున్నాయి. అతని సుకుమార దక్షిణహస్తంలో విన్నాణమైన కోయంబత్తూరు చీర మిలమిలా మెరుస్తోంది అప్పుడే వెలిగిన విద్యుద్దీపాల మసక కాంతిలో.

ఆనాడు అతను సాధించిన ఘనవిజయం ...తన అర్థాంగ లక్ష్మికి...శశికి ... ఒకచీర కొనడం. అదేమంత పెద్దవిషయం కాకపోవచ్చు కొంతమందికి. కాని అతనికి మాత్రం చాలా పెద్దవిషయమే.

ఒక చిన్న పట్టణంలో...ఒక చిన్న కంపెనీలో - ఒక చిన్న గుమాస్తాగా పనిచేస్తున్నాడు ఆ రామారావ్. అతని కొచ్చే జీతం గూడా...చాలా "చిన్న"దే. అందుచేతే, పది హేను రూపాయలు పెట్టి ఒకచీరకొనడం అతనికి చాలా పెద్దవిషయం ... అప్పటికి శశి కాపరానికివచ్చి నాల్గేళ్ళయినా, తను ఒక్క చీర కొనలేదు. అంతో ఆమె ఇంకో విధంగా గడిపేసింది. శశి తల్లిదండ్రులు కలవారు అవటంవల్లా, వారికి ఒక్క శశితప్ప వేరే ఆడసంతానం లేకపోవుటవల్లా, శశి పుట్టింటికెళ్లినప్పుడల్లా వలసిన చీరలు తెచ్చుకొనేది. అసలు శశికి ఇంతకన్నా గొప్ప సంబంధమే చేద్దామని తల్లిదండ్రులు అనుకున్నారు. కాని శశి పట్టుదలవల్లనే ఆమెకీ రామారావుకీ పెళ్ళయింది. ఇతనికి వచ్చే నలభైఅయిదు రూపాయలతో చాలీచాలని సంసారం ఒడుదుడుకులతో సాగిపోతోంది.

ఇంతకీ! రామారావుకూడా ఒక స్త్రీకి భర్తే! ఆమెను సంతోష పెట్టడం అతనివిధి. కాని అశక్తుడు — తన అశక్తతకి అతడు తనలోతానే చాలా కుమిలిపోయేవాడు. ఇంతేనా...తన బ్రతుకని!

బి. వి. ప్రసాదరావు

ఆఖరుకి నిశ్చయించేడు. ఎలాగైనా తప్పకుండా యీపండగకి ఒకచీరకొనాలని. అయితే యీలక్ష్యం చేరడానికి అరునెలలు ముందునుంచి అతను ప్రయత్నం చేశాడంటే — ఆశ్చర్యపడవలసిన అవసరంలేదు. ఈఅయిదేళ్ల వుద్యోగంలోను..అతను ఒక్క కానీకూడా మిగుల్చుకోలేకపోయాడు. ఎప్పుడు చూసినా బాకీలకే చాలేదికాదు ఆ తెచ్చినజీతం.

ఆవిధంగా పది హేనురూపాయలు మిగిల్చి ఒకచీర కొన్నాడంటే...సాంసారిక ఆర్థిక రంగంలో...నిజంగా అతను ఘనవిజయం సాధించాడన్నమాటే. ఇందుకొఱకై ఇతను వేసినన్ని ప్లానులు, అమలుపఱచినన్ని ప్రణాళికలు ఏకేంద్రప్రభుత్వ ఆర్థికమంత్రి కూడా చేసివుండడు.

అతని పెదవులపై చిరునవ్వు వెలిసింది. నుదుటిపై చెమటబిందువులు గాలికి అల్లల్లాడుతున్నాయి. 'నా ప్రయోజకత్వానికి శశి చాలా సంతోషిస్తుంది. అనేకవిధాల అభినందిస్తుంది.' అని వివిధభంగిమలని నెమరువేస్తూ అతని హృదయం ఉప్పొంగిపోయింది. ఆ హృదయోద్వేగంలో చిన్న కవితాతరంగం లేచింది. అతని కండ్లయెదుట సోమదేవమ్మను తలచుకుంటున్న ప్రవరాఖ్యుడు ప్రత్యక్షమయ్యాడు. పట్టలేని ఆవేశం పరుగులు వారింది.

"అనుకూలవతి నాదు మనసులో వర్తించు
శశిబాల మది నెంత సంతసించు"

అని ఒక చిన్న కూనిరాగం కూడా తీశాడు.

మెల్లిగా పార్కు సమీపించాడు. చల్లని మలయమారుతం పువ్వులచెట్లమీదుగా కమ్మగా వీస్తోంది. ఆలిండియా రేడియో విజయవాడ కేంద్రంవారి రికార్డు సంగీతం చాలా హాయిగా వినిపిస్తోంది.

"ఇదా మన దేశం

ఇదా భరతదేశం"

చాలా *high style* లో పోతోంది ఆ స్వరం...

కాళ్ళు వేగం తగ్గించి మెల్లగా నడవ ప్రారంభించాయి. మెదడు ఆ మృదుమధుర సంగీతాన్ని ఆస్వాదిస్తూ మైమఱచింది.

అయితే ఆనందంకూడా మెఱుపులాంటిదే. ఇట్టే వచ్చి మఱుక్షణంలోనే మాయమైపోతుంది. అతని చూపులు హఠాత్తుగా ఎదురుగా వస్తున్న వ్యక్తిపై పడ్డాయి. మొగం ముచ్చెమటలు పోసింది. గొంతుక ఆరిపోయి నాలుక బయటికి వచ్చేసింది. అతనే, ఆ వ్యక్తి - బ్లూ - బ్లేక్ బుష్ కోటు...తెల్లటి ఫాంటూ, పొడుగాటి కోరమీసం, చేతిలో కఱ్ఱ.. మెడలో నెక్ టై...అతనే ఆ నీలకంఠరావు-కంపెనీ మేనేజరు...*Sweet - heart* తో సహా, పార్కులో విహారయాత్రకు వస్తున్నాడు.

రామారావు నోటిలో సిగరెట్ 'టఫ్' మని క్రిందపడిపోయింది. అతని చేతిలోని చీర గజగజా వణికింది. తప్పించుకుని చూసీ చూడనటు పోవడానికి కూడా వీలులేదు. అతను చాలా దగ్గరగా వచ్చాడు.

గత్యంతరం లేక, రామారావు, లేనిచిరునవ్వు తెచ్చుకుని మేనేజరుగారికి సెల్యూట్ చేశాడు.

ఆ మేనేజరు గారు కూడా (ఇదివరకే చీరని పసికట్టియున్నారు కాబట్టి) అమం

★ విచిత్ర వ్యక్తి ★

మూలం: మార్క్ ట్వేన్

అనువాదం: నండూరి రామమోహనరావు

వెల రూ. 1-8-0.

పోస్టు ఖర్చులు ప్రత్యేకం

ఆంధ్ర గ్రంథమాల, ★ మద్రాసు-1.

రచయితలకు మనవి

మాకు కథలు, గేయాలు, చిత్రాలు, ఫోటోలు పంపేవారు ఈ క్రింది అంశాలను గమనించ ప్రార్థన.

ప్రచురించని వానిని త్రిప్పిపంపగోరే వారు బుక్ పోస్టుకు అవసరమైన స్టాంపులను, రచనలూ, చిత్రాలూ, ఫోటోలుతోనే చేర్చిపంపాలి.

బుక్ పోస్టుకు అణా స్టాంపుకు తక్కువ కాకుండా పంపాలి.

రచనలను కాయితానికి ఒకే వైపున సిరాతో వ్రాసిపంపాలి.

ఫోటోలు కనీసం కార్డు సైజులో వుండాలి. నెగటివ్‌లు స్వీకరించబడవు.

చిత్రాలు ఇండియన్ ఇంకుతో వేసిపంపాలి. రంగుల చిత్రాలు స్వీకరించబడవు.

ప్రచురణ విషయాన్ని వెంటనే తెలియచెయ్యడం కష్టం.

నిరాకరించబడిన రచనలను త్రిప్పి పంపడానికి మాకు కనీసం ఒక మాసమైనా వ్యవధి అవసరం. ఫోటోలు, చిత్రాల విషయంలో యింకా ఎక్కువ వ్యవధి కావలసివుంటుంది.

ప్రచురించే వానిని గురించి ప్రచురించే ముందు మాత్రమే తెలియపరచగలము.

మాకు పంపిన రచనలను, ఫోటోలను, చిత్రాలను గురించి మా కార్యాలయం నుంచి ఎవ్విధమైన సమాచారమూ అందనిదే వాటి ప్రతులను యితర పత్రికలకు పంపవద్దని ప్రార్థన.

రచయితలూ, చిత్రకారులూ, సహృదయంతో సహకరించగలరని విశ్వసిస్తున్నాము.

—సంపాదకుడు.

దానంద కందళిత హృదయారవిందుడై ఆ వందనాన్ని స్వీకరించి

"ఎక్కడనుంచోయ్! రామారావ్" అన్నాడు ఆప్యాయంగా.

"అహాఁ! ఇక్కడనుంచేనండి! బజారు నుంచి" అని నసిగాడు రామారావు.

మేనేజరుగారు ఆగకుండానే నడిచాడు పార్కు గేటులోకి. ఆయన, ఆయన వెనకాలే సతీమణీ...ఆ వెనకాల రామారావు, ఆ వెనకాల బంట్రోతు...'తన వెంటన్ సిరి, లచ్చి వెంట నవరోధవ్రాతమున్" అన్నట్లుగా ఒకరి ప్రక్కగా నొకరు పార్కులోకి ప్రవేశించారు. రామారావుకి కూడా తప్పదు మరి! మేనేజరన్న తరువాత ఎక్కడైనా మేనేజరే!

మేనేజరుగారు తిన్నగా వెళ్ళి ఒక పాలరాతి బెంచీమీద కూర్చున్నారు. ఆ ప్రక్కనే సతీమణి మనోరమాదేవి ఆసీనురాలయింది.

రామారావు మాత్రం అలాగే నించున్నాడు. ఆ ప్రక్కనే బంట్రోతు. అనగా అక్కడ ఒక చిన్న ఆఫీసు వాతావరణం ఏర్పడింది.

రామారావు నించున్నాడే గాని అతని బుఱ్ఱ గిరగిరా తిరిగిపోతోంది. కళ్లు చీకట్లు క్రమ్మాయి. మనస్సు మనస్సులో లేదు. పగిలిపోయిన పాలకుండలా అతని ఆలోచనలు జారిపోతున్నాయి. నిజంగా యీ దుర్మార్గుడు కనుక యీ చీర బాగుందంటే...గట్టిగా...తను ఇవ్వ నన లేడు...ఇవ్వక తప్పదు. అయితే తన యీ ఆరు నెలల కష్టమూ వృథాయేనా? 'కష్టే ఫలీ' అంటారు ఏమిటో!

అసలు దీనికి తను కూడా కొంత కారణమే. బజారునుంచి తిన్నగా ప్రక్క చూపులు చూడక ఇంటికి పోక - యీ పార్కుదగ్గర ఆగిపోవడ మేమిటి! ఆగితే ఆగాడు...అంత మైమరచి సంగీతాన్ని వినడమేమిటి! ముందు ఏం వస్తోందో చూసికో నక్కరలేదూ! చాలా దూరాన్నుంచే పసిగట్టి ఏ ప్రక్క సందులోంచో మళ్ళిపోతే ఇంత అఘాయిత్యం జరక్కపోను. ఇంతకీ అతి సంతోషంలో కొన్ని తెలివితక్కువ పనులు చేయడం తనవంటి దౌర్భాగ్యుల ప్రత్యేక లక్షణం.

అనుకున్నటుగానే అయింది. మేనేజరుగారు సాదరంగా రామారావుని అవలోకించి

"ఏమిటోయ్! బజారులో విశేషాలు" అన్నాడు.

"ఏదో ఒక చిన్న చీర కొన్నానండి...అంతే" అన్నాడు. అని అతి ప్రయత్నం మీద ఆ చీరని ఆయన చేతుల్లో పెట్టాడు.

లైటు స్తంభపు కాంతిలో ఆయన ఆ చీర ఇటు అటు త్రిప్పి పరీక్ష చెయ్యడం మొదలెట్టాడు. ప్రక్కనే వున్న శ్రీమతి కూడా పరీక్షించడం మొదలెట్టింది. ఆమె ముఖం విప్పారింది. రామారావు ముఖం ముడుచుకుపోయింది. ఆమె క్రీగంటి చూపులతో భర్తను గిలిగింతలు పెట్టింది. అవి రామారావుని తేళ్లు జెఱ్ఱులులాగ వంటి నిండా కుట్టేశాయి. వారిద్దరి చేతుల్లోను ఆచీర నలుగుతూవుంటే రామారావు గిలగిలా కొట్టుకున్నాడు గేలానికి తగులుకున్న చేపలా.

ప్రక్కనే నించున్న బంట్రోతుఆసామీ వెంకన్న రామారావ్ ముఖలక్షణాలన్నీ వీక్షిస్తూనే వున్నాడు. అతని అయోమయ పరిస్థితిని చూసి చాలా విచారపడ్డాడు. అతనికి బాగా తెలుసు రామారావు ఇంటి పరిస్థితి. నిజంగా ఆచీర కొన్నాడంటే చాలా ఆశ్చర్యపడ్డాడు. ఎలా కొనగలిగాడా! అని. అయితే రామారావునీతి...నిజాయితులవిషయంలో శంకించవలసిన అవసరంలేదు. ఆఫీసులో అందరికి అతను తలలో నాలికవంటివాడే. అతని చెయ్యి బల్లక్రిందకు పోవడం వెంకన్న ఎప్పుడూ చూసి యెఱగడు.

ఇక మేనేజరు నీలకంఠరావుగారివిషయం మాత్రం అందరికీ తెలిసిందే. ఆయన అఖండ ప్రజ్ఞావంతుడు. అటుపై యజమానులను సంతృప్తిపఱచటంలోను ఇటుక్రింది వుద్యోగులపై అధికారం చెలాయించటంలోను ఆయనకి ఆయనే సాటి. ఆయన తలుచుకొంటే— ఎవరిఉద్యోగమేనా...ఇట్టేవూడిపోగలదు. ఆయన అద్వితీయకల్పనాశాలి ... అమోఘ సంపాదనాపరుడు. అందుచేత ఆయనకు ఎవరూ ఎదురు చెప్ప సాహసించరు.

బంట్రోతు వెంకన్న మెల్లిగా రామారావుని ప్రక్కకి పిలిచి ఏదో చెవిలో గొణిగాడు. మేనేజరు దంపతులు చీర వరీక్షలో నిమగ్నులై వున్నారు.

రామారావు పెదవులపై అకస్మాత్తుగా చిరునవ్వు వెలసింది. "హరి! భగవంతుడా! ఈబంట్రోతు బుఱ్ఱలో ఎంత గొప్ప ఆలో

(56-వ పేజీ చూడండి)

★ చెదిరిన చీకట్లు ★

(11-వ పేజీ తరువాయి)

చనపెట్టావ్! వీడు నిజంగా గుండెలు దీసినబంటు!" అని నుదుటిపై వేలేసుకొని రెండుచిటికెలు వేశాడు "అవును మనం నిజాయితీగాపోతే లాభంలేదు నిజాయితీ అనేది ఎక్కడో పాతపుస్తకాల్లలో జీర్ణించి పోయినమాట దానికిప్పుడు విలువలేదు అయినా వారిజాక్షులందు, వైవాహికములందు 'ప్రాణ, విత్త, మాన, భంగమందు" అబద్ధం పలకవచ్చునన్నారు పెద్దలు ఈచీరకొన్నది తనూ ఒక 'వారిజాక్షి' కోసమే పైగా ఆ వారిజాక్షి తనకు 'ప్రాణ' ప్రియమైనది అనగా ప్రాణప్రియయైన వారిజాక్షికోసం, మానవంతుడైన తను విత్తాన్ని వెచ్చించి యీ చీరని కొన్నాడు అందువలన యీ చీర కనుక యీ దుర్మార్గుడు లాగేస్తే యీపై అన్ని హక్కులకీ భంగంకలుగుతుంది కాబట్టి యీ చీరవిషయంలో తను అన్నివిధాలా అబద్ధమాడవలసిన అవసరం ఎంతైనా వుంది అందువలన అతను 'అఘము' ను పొందడు కూడా!

ఇంతకీ "అనాచారభయం నాస్తి అప్పారాచార్య సన్నిధా" అన్నట్లుగా యీ కాలంలో అక్షరాలా పాటించవలసిన వేదవాక్కు "అబద్ధభయం నాస్తి ఆఫీసరు సన్నిధా" అన్నదే! ఇందులో సందేహం లేదు

ఇంతలో మేనేజరుగారు పరీక్షని ముగించారు మనోహరీదేవి సంతృప్తికరంగా తల వాడించింది

"ఎంతోయ్! దీని ఖరీదు" అన్నారు జేబులో చెయ్యిపెట్టుతూ మేనేజరుగారు అణా పైసలతో సహా ఖరీదు ఇచ్చేసే వాడిలా!

"ఓచ్చే! ఎంతోనాండి అయిదున్నర రూపాయలు" అన్నాడు రామారావు ముక్తసరిగా

"ఆఁ!" అన్నారు ఒక్కసారిగా అదిరిపడి నీలకంఠరావుగారు శ్రీమతి కూడా ముఖం చిట్లించింది

"అరెఁ! ఇంతమంచి చీర అంత తక్కువ ఖరీదు ఎలా ఇచ్చాడోయ్?" అన్నాడు ఆశ్చర్యాన్ని ప్రకటిస్తూ మెల్లిగా జేబులో నించి చెయ్యి ఒక సిగరెట్టుని తీసి వెలిగించింది

"ఇందులో ఆశ్చర్యపడవలసిన అవసరం ఏమీ లేదండి ఆచీర అంతకన్న ఎక్కువ ఖరీదు చెయ్యదు" అన్నాడు తాపీగా

మేనేజరుగారిముఖం వెలవెలాబోయింది ఇంతటి అనుభవం హోదా గలవ్యక్తి ఒక చిన్న చీరకు వెల కట్టలేకపోవడం. ఆ హోదాకే చిన్నతనం అందులో 'మంచిచీర' అని సర్టిఫికెట్ కూడా ఇచ్చేశాడు తను శ్రీమతిగారుకూడా ముక్కుమీద వేలేసుకొని భర్తవైపు దృష్టి సారించింది

రామారావు తన మాటలు కలిగించిన *Effect* ని పరిశీలిస్తున్నాడు అవి సంతృప్తికరమైన ఫలితాన్నే ఇచ్చాయి మళ్ళీ అందుకున్నాడు *Antonio Speech* ని అనుకరిస్తూ

"అంతేనండి! ఆ చీర అంతకన్నా ఎక్కువ ఖరీదు చెయ్యదు పైకి అలా మెరుస్తూ వుంటుందంతే అందులో రాత్రి చాలా బాగా మెరుస్తుందండి కాని పగలు చూస్తే వట్ట ఇటుకపొడిరంగు నేతకూడా చాలా అలికే అది పగలుకాని తెలియదు

"అలాగా!" అన్నట్లుగా వారిద్దరిముఖాలు ఆశ్చర్యాన్ని ఓడిపోయిన మహావీరుడి ముఖాన్ని ప్రకటించాయి

"నేనకూడా మొదట యిలాగే బోల్తా పడ్డానండి (అంటే మేనేజరు దంపతులు కూడా 'బోల్తాపడ్డారని' రూఢి!) ఆశ్చర్యపోయి నేనూ కొట్టువాడ్ని ఇలాగే అడిగాను ఇంత తక్కువఖరీదు కెమిటయ్యా! అని అంటే వాడు నవ్వుతూ చెప్పాడు "పంతులుగారూ మీరు ఇవ్వబోయే పండగ కానుకకి యీ చీర చాలా బాగా వుంటుంది కొన్నాళ్ళుపోయినతరువాత తమకే తెలుస్తుంది" అన్నాడు

ఇంతలో రామారావు మాటకి బంగ్రోతు వెంకన్న అడ్డొచ్చాడు

"పంతులుగారు! మీరు వెంకటరత్నం కొట్లో నేనా యీ చీర కొంటూ" అన్నాడు ఏదో పూర్వవిషయాన్ని జ్ఞప్తికి దెచ్చుకుంటూ

"ఆఁ! అవును ఆ కొట్లోనే నువ్వూ కొన్నావా!", అన్నాడు రామారావు ఆసక్తిగా

"అవునండీ అయ్యగారు! నేనూ పెళ్ళాళ్ళ క్రిందట ఆ కొట్లోనే యిలాంటి చీరే కొన్నానండి, కాని అప్పుడు అయిదు రూపాయలే మా యింటిది నాల్గురోజులు కట్టుకుందంతేనండి కట్టుకుని చాకలికి వేసిందిగదా మళ్ళీ తెచ్చి చూసేసరికి బాబుగారు, ఏం చెప్పనండి "చీర అంతా పిండి పిండి అలికి అలికి అక్కడక్కడ జాడ జాడలు పడిపోయిందండి. రంగంతా అలుముకుపోయి సన్నాసి బట్టలా తయారయ్యింది రెండో రేవులో పూర్తిగా పేలిక పేలిక లయిపోయిందండి వట్టి దండుగ!" అన్నాడు విచార సూచకంగా మొగం పెట్టి

మేనేజరు దంపతుల అభిమానం పూర్తిగా దెబ్బతింది

"అంతా! మోసం! మోసం?" అన్నాడు నీలకంఠం గట్టిగా మనోరమాదేవి అమాంతం గిర్రున ఎడమవైపుకి తిరిగిపోయి మూతి బిగించేసింది కుడివైపుకి

"అవునండి! అంతా మోసమే!" అన్నాడు రామారావు రెట్టిస్తూ

నీలకంఠంగారు ఇక మాట్లాడలేక పోయారు

"అయితే ఎవరికోసం కొన్నావ్ యీ చీర?" అన్నాడు అనుమానంగా

"మా దాసీదానికండి! అది మూడేళ్ళబట్టి పండుగకి ఏదో చీర ఇమ్మని పెపుకుతింటోందండి అయితే ఇవ్వలేదు ఈసారి తప్పకుండా యివ్వాలని అందులో కొత్తచీర ఇవ్వాలని పట్టుపట్టిందండి దాని పోరు పడలేక ఆఖరికి యీ చీర కొన్నానండి" అన్నాడు నెమ్మదిగా చురుగ్గా ఒక్కొక్క మాటే సాగదీస్తూ

అప్రయత్నంగా మేనేజరుగారు చేతిలోని చీరని రామారావ్ చేతుల్లోకి విసిరేశారు! ఎంత అప్రతిష్ఠ! ఎంత అవమానం! ఎంత అగౌరవం! నెలకి రెండు వందల యాభై రూపాయలు అసలు జీతం సంపాదించే యీ చేతులు ఎందుకూ పనికిరాని ఒక వర్తి కొత్త చీరని ఇంతసేపు పట్టుకోవడమా! అరెరె ఎంత అపచారం జరిగింది ప్రపంచంలో ఎంత మోసం వుంది! ఎంత ఘోరం!

చెదిరిన చీకట్లోంచి వికలిగా నవ్వింది ప్రక్కనే వున్న లైటు స్తంభం

రామారావు మళ్లీ మాట్లాడకుండా చీరని మడతబెట్టి చంకలో బెట్టాడు మెల్లిగా 'వస్తానండి' అన్నాడు ఎంతో వినయంగా.

ఎంతో ఉయిపంతో అంగీకార సూచకంగా మేనేజరుగారు తల ఆడించారు ఆ సమయంలో మాట్లాడడానికి అధునికి ఏమాత్రం మనస్కరించలేదు

అడుగులో అడుగు వేసికుంటూ పార్కు బయటికి వచ్చిన రామారావ్ మళ్ళీ వెనక్కి తిరిగి చూడకుండా ఒకే దౌడు తీశాడు ఇంటివైపుకి. ★

Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras